
శ్రీరస్తు శుభమస్తు

అసిత కృత శ్రీ శివ స్తోత్రమ్

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



అసిత కృత శ్రీ శివ స్తోత్రమ్ - భావార్థముతో -

అసిత ఉవాచ:

01. జగద్గురో నమస్తుభ్యం శివాయ శివదాయ చ।
యోగీంద్రాణాం చ యోగీంద్ర గురూణాం గురవే నమః॥

అసిత ఉవాచ:

ఈ చరాచర జగత్తుకు గురుస్వరూపమైన శివునకు, శివ పరివారమునకు - యోగులందరికీ రాజగు యోగిరాజుగా - గురువులందరికి గురువగు ఆది గురువుగా ఉన్న జగదీశ్వరునికి నమస్కరిస్తున్నాను.

- - - --- - - -

02. మృత్యోర్మృత్యు స్వరూపేణ మృత్యుసంసార ఖండన।
మృత్యోరీశ మృత్యుబీజ మృత్యుంజయ నమోస్తు తే॥

మృత్యువునకు - మృత్యు స్వరూపమునకు - కాలసంహారకునకు - మృత్యువుకే దేవతకు - మృత్యువునకు బీజమైనవానికి - మృత్యువును జయించిన వానికి నమస్కరిస్తున్నాను.

- - - --- - - -

03. కాలరూపః కలయతాం కాలకాలేశ కారణ।
కాలాదతీత కాలస్థ కాలకాల నమోస్తు తే॥

మృత్యు స్వరూపమైన లయకారునికి - మృత్యుదేవతయైన యమునికి ఈశ్వరుడైన వానికి - మృత్యువునకు కారణ స్వరూపుడైన వానికి - లయకాలమును నిర్ణయించే కాలకాలునకు నమస్కరిస్తున్నాను.

- - - --- - - -

04. గుణాతీత గుణాధార గుణబీజ గుణాత్మక।
గుణీశ గుణినాం బీజ గుణినాం గురవే నమః॥

సత్వ, రజస్, తమో గుణములకు ఆధారము తానైన వాడు - గుణములకు మూల స్వరూపుడు - గుణములకు ఆత్మ స్వరూపుడు - గుణములకు అధీశుడు - గుణస్వరూపులైన వారికి మూలము - గురుస్వరూపము అయి కూడా ఈ గుణములకు అతీతుడైన ఈశ్వరునికి నమస్కరిస్తున్నాను.

- - - --- - - -

05. బ్రహ్మస్వరూప బ్రహ్మజ్ఞ బ్రహ్మభావనతత్పర।
బ్రహ్మబీజస్వరూపేణ బ్రహ్మబీజ నమోస్తుఽ తే॥

పరబ్రహ్మ స్వరూపము తానైన వాడు, పరబ్రహ్మమును ఎరిగినవాడు, ఎల్లప్పుడు, తనలో తానే రమిస్తూ, పరబ్రహ్మమును అన్వేషించువాడు, పరబ్రహ్మమునకు ఆధార భూతుడైన ఈశ్వరునికి నమస్కరిస్తున్నాను.

- - - --- - - -

06. ఇతి స్తుత్వా శివం నత్వా పురస్తస్థౌ మునీశ్వరః।
దీనవత్సో అశ్రునేత్రశ్చ పులకాంచిత విగ్రహః॥

ఈ విధముగా ఈశ్వరుని స్తుతించి - నమస్కరించి - ఆనందముతో కన్నులు ఆనంద బాష్పములతో నిండగా - పులకించిన శరీరముతో అశితుడు శివుని ముందు నిలబడ్డాడు.

- - - --- - - -

07. అసితేన కృతం స్తోత్రం భక్తియుక్తశ్చ యః పఠేత్।
వర్షమేకం హవిష్యాశీ శంకరస్య మహాత్మనః॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

పరమ పవిత్రమై - అశితుడు ప్రకటించిన ఈ స్తోత్రమును శ్రద్ధా భక్తులతో నిరంతరము స్మరించినవారు - కేవలము ఒక సంవత్సర కాలములో శివుని నిజమైన భక్తునిగా రూపొందుతారు.

- - - - --- - - - -

08. స లభేద్వైష్ణవం పుత్రం జ్ఞానినం చిరజీవినమ్।
భవేద్ధనాఢ్యో దుఃఖీ చ మూకో భవతి పండితః॥

అటువంటి భక్తుడు - దీర్ఘాయుస్సు, అమిత జ్ఞానము కలిగిన పుత్రుని ఈశ్వర ప్రసాదముగా పొందుతాడు. పేదవాడు అపరిమితమైన ఐశ్వర్యమును, మూగవాడు కవిత పటిమా పాటవములను పొందగలుగుతారు.

- - - - --- - - - -

09. అభార్యో లభతే భార్యాం సుశీలాం చ పతివ్రతామ్।
ఇహ లోకే సుఖం భుక్త్వా యాత్యంతే శివ సన్నిధిమ్॥

అవివాహితుడైన పురుషుడు - గుణవతి, సచ్ఛీలురాలైన భార్యను పొంది, ఆనంద కరమైన సాంసారిక జీవితాన్ని అనుభవించిన తరువాత శివ సాయుజ్యాన్ని పొందుతాడు.

- - - - --- - - - -

10. ఇదం స్తోత్రం పురా దత్తం బ్రహ్మణా చ ప్రచేతసే।
ప్రచేతసా స్వపుత్రాయాసితాయ దత్త ముత్తమమ్॥


పరమ పవిత్రమైన ఈ స్తోత్రమును బ్రహ్మదేవుడు ప్రచేతసునకు ప్రసాదించగా అతడు తన పుత్రుడైన అశితునకు ఉపదేశించాడు.

- - - - --- - - - -

॥ ఇతి శ్రీ బ్రహ్మవైవర్తే మహాపురాణే అసిత కృత శివ స్తోత్రమ్ సంపూర్ణమ్ ॥

- - - - --- - - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



Kiron Type Institute